నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
nipuna
Every Wednesday Free Suppliment

www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
4 జూన్ 2025
పేజీలు 8


నమస్తే మిత్రమా!
నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే పత్రికలకు చందాదారులు కావాలనుకొంటున్నారా?
ఈ కింది నంబర్‌కి మిస్డ్‌కాల్ ఇవ్వండి
96725 33434
మరిన్ని వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.
86396 99985
86396 99986

# జోసా -2025

## కీలక మార్పులు ఇవే!

**ఈసారి ఐఐటీలకు ఆరు రౌండ్ల కౌన్సెలింగ్**

**సీట్ యాక్సెప్టెన్స్ ఫీజు తగ్గింపు**

**ఈ ఏడాది కొత్తగా స్పోర్ట్స్, ఒలింపియాడ్స్, ఫైన్ ఆర్ట్స్, కల్చరల్ ఎక్సలెన్స్ కోటాలో సీట్ల రిజర్వేషన్లు**

**దేశంలో ఇంజినీరింగ్ విద్యకు పేరుగాంచిన ఐఐటీ, ఎన్ఐటీ, ఐఐఐటీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జోసా-2025 షెడ్యూల్ విడుదలైంది. ప్రవేశాల ప్రక్రియ జూన్ 3 నుంచి ప్రారంభమై జూలై 23 వరకు కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో జేఈఈ మెయిన్/అడ్వాన్స్‌డ్ ఎగ్జామ్స్‌లలో అర్హత సాధించినవారికి ఆయా సంస్థల్లో ప్రవేశాలకు సంబంధించిన పలు విషయాలు, ముఖ్యతేదీల వివరాలు**



జాయింట్ సీట్ అలొకేషన్ అథారిటీ (జోసా)- 2025ని కేంద్ర మానవ వనరుల శాఖ ఏర్పాటు చేసింది. దేశ వ్యాప్తంగా 128 సంస్థల్లో ప్రవేశాల కోసం జోసా ద్వారా సీట్లను కేటాయిస్తారు. దేశంలోని 23 ఐఐటీలు, 32 నిట్‌లు (ఐఐఈఎస్‌టీ శిబ్‌పూర్‌తో కలిపి), 26 ఐఐఐటీలు, 45 ఇతర జీఎఫ్ఐటీ (గవర్నమెంట్ ఫండెడ్ టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్స్- గతంలో కంటే ఈసారి వీటి సంఖ్య పెరిగింది) తదితర సంస్థల్లో ప్రవేశాల కోసం ఏర్పాటు చేసిన వేదిక జోసా. కౌన్సెలింగ్ ఆన్‌లైన్‌లోనే నిర్వహిస్తారు.

**రిజిస్ట్రేషన్**

- జేఈఈ (మెయిన్)- 2025లో అర్హత సాధించిన వారు నిట్ + సిస్టమ్ (ఐఐటీలు మినహాయించి) ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలి. అభ్యర్థులు జేఈఈ మెయిన్/అడ్వాన్స్‌డ్ రోల్ నంబర్, పాస్‌వర్డ్‌తో లాగిన్ కావాలి.
- జేఈఈ (అడ్వాన్స్‌డ్) -2025లో అర్హత సాధించినవారు ఐఐటీల్లో ప్రవేశాల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.
- Filling-in of choices- అభ్యర్థులు వారి ఇష్టాయిష్టాలకు అనుగుణంగా ఇన్‌స్టిట్యూట్‌లు - కోర్సుల ప్రాధాన్యతలను ఇవ్వాలి. సాధ్యమైనన్ని ఎక్కువ ఆప్షన్లు పెట్టుకుంటే మంచిది.

Locking of choices: అభ్యర్థులు ఇచ్చిన ఆప్షన్లు/ప్రాధాన్యతలను లాక్ చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల ఫిల్లింగ్ ఇన్ చాయిసెస్ మూసినప్పుడు ఆటోమేటిక్‌గా ఇచ్చిన ఆప్షన్లు సేవ్ అవుతాయి.

**సీట్ల కేటాయింపు:** మొత్తం ఆరు రౌండ్లలో సీట్లు కేటాయిస్తారు. జోసా పరిధిలోని మొత్తం 128 సంస్థల్లో ఈ సీట్ల కేటాయింపు ఉంటుంది.

**స్టెప్-1- సీటు అంగీకారం**

- సీటు వచ్చిన తర్వాత అభ్యర్థులు ఫ్రీజ్, స్లైడ్, ఫ్లోట్ ఆప్షన్లు ఇచ్చుకోవాలి.
- తర్వాత అభ్యర్థులు సర్టిఫికెట్లను అప్‌లోడ్ చేయాలి. సీటు అలాట్ అయిన తర్వాత ఫీజు యాక్సెప్టెన్సీ ఫీజు చెల్లించాలి. ఫీజు చెల్లించకుంటే సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయరు. ఫీజు చెల్లిస్తేనే తర్వాతి రౌండ్లకు అనుమతిస్తారు.

**రిపోర్టింగ్:** జోసా ఏర్పాటు చేసిన రిపోర్టింగ్ సెంటర్లలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు వెళ్లాలి. అక్కడ ఒరిజినల్ సర్టిఫికెట్లు, జిరాక్స్ సర్టిఫికెట్లను చూపించాలి.

**నోట్:** ఫ్రీజ్, స్లైడ్, ఫ్లోట్ ఆప్షన్ల ద్వారా తర్వాత దశల్లో జరిగే కౌన్సెలింగ్‌లో పాల్గొనవచ్చు. చివరగా సీటు వచ్చిన కాలేజీలో రిపోర్ట్ చేయాలి. ఈ ఆప్షన్ల గురించి పూర్తిగా తెలుసుకుని వాటిని ఉపయోగించండి. దీనికి సంబంధించి జోసా వెబ్‌సైట్‌లో వివరంగా ఇచ్చారు.

**నోట్:** అభ్యర్థులు ఎన్ని ఎక్కువ ఆప్షన్లు ఇస్తే అంతమంచిది. గతేడాది ఓపెనినంగ్, క్లోజింగ్ ర్యాంకుల ఆధారంగా అప్షన్లు కేవలం అవగాహనకు మాత్రమే ఉపయోగపడుతాయి. మీకు నచ్చిన, చేరాలనుకునే అన్ని కాలేజీలు, బ్రాంచీలకు ఆప్షన్లు ఇవ్వడం మేలు.

మిగతా 3వ పేజీలో...

JoSAA
Joint Seat Allocation Authority

### జోసా కౌన్సెలింగ్ షెడ్యూల్

**జూన్ 3:** సాయంత్రం 5 గంటల నుంచి ప్రవేశాలకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, చాయిస్ ఫిల్లింగ్, ఆర్కిటెక్చర్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (ఏఏటీ) రాసినవారు జూన్ 8 తర్వాత ఆప్షన్లు ఇచ్చుకోవాలి.

**జూన్ 9:** మాక్ సీట్ అలొకేషన్-1, డిస్‌ప్లే (జూన్ 8 వరకు ఇచ్చిన ఆప్షన్ల ఆధారంగా)

**జూన్ 11:** మాక్ సీట్ అలొకేషన్-2, డిస్‌ప్లే (జూన్ 10 వరకు ఇచ్చిన ఆప్షన్ల ఆధారంగా). ఇష్టం ఉన్న వారు ఈరోజు ఇచ్చిన ఆప్షన్లను లాక్ చేసుకోవచ్చు.

**జూన్ 12:** సాయంత్రం 5 గంటలకు విద్యార్థుల రిజిస్ట్రేషన్, ఫిల్లింగ్ ముగింపు (ఆటో/సిస్టమ్ లాకింగ్)

**జూన్ 14:** ఉదయం 10 గంటలకు రౌండ్ 1 సీట్ అలొకేషన్ చేస్తారు.

**జూన్ 14 - జూన్ 18:** ఆన్‌లైన్ రిపోర్టింగ్, డాక్యుమెంట్ అప్‌లోడ్, ఫీజు చెల్లింపునకు చివరితేదీ (రౌండ్-1)

**జూలై 20:** రౌండ్ 1కు సంబంధించి ఏమైనా క్వారీలు ఉంటే సాయంత్రం 5లోపు రెస్పాండ్ కావాలి.

**జూన్ 21:** రెండో రౌండ్ సీట్ అలొకేషన్ (సాయంత్రం 5)

**జూన్ 28:** మూడో రౌండ్ సీట్ అలొకేషన్ (సాయంత్రం 5)

**జూలై 4:** నాలుగో రౌండ్ సీట్ అలొకేషన్ (సాయంత్రం 5)

**జూలై 10:** ఐదో రౌండ్ సీట్ అలొకేషన్ (సాయంత్రం 5)

**జూలై 16:** ఆరో రౌండ్ సీట్ అలొకేషన్ (సాయంత్రం 5) (ఐఐటీలకు ఫైనల్ ఇదే ఫైనల్ రౌండ్ అలొకేషన్)

**నోట్:** ఎన్ఐటీ+ సిస్టమ్‌కు సంబంధించి విత్‌డ్రాల్ క్వారీలు, ఫీజు తదితర అంశాలపై జూలై 16- 28 మధ్య నిర్వహిస్తారు. పూర్తి వివరాలు జోసా వెబ్‌సైట్‌లో చూడవచ్చు

కేశవపంతుల వేంకటేశ్వరశర్మ